# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization    రిజిస్టర్డ్ నెం.113/2024


# వార్తా వాహిని

మే నెల కాపీ

## నెలవారీ పత్రిక



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి మొదటి ICC మీటింగ్



అమ్మవారి జయంతి వేడుకలు




- → వాసవి జాగృతి క్లబ్‌ల మజ్జిగ చలివేంద్రాలు
- → సరికొత్త సేవ వేస్ట్ టు బెస్ట్
- → తొలి ఇంటర్నేషనల్ కోర్ కౌన్సిల్ మీటింగ్
- → మధర్స్ డే వేడుకలు


అడ్రస్ :
వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.
92981044599, 9281144599


నమ్మకం    భాద్యత    భరోసా

మన సంస్థ యొక్క సోషల్ మీడియాని ఫాలో అవ్వండి

VASAVI JAGRUTI INTERNATIONAL

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥చింతల శ్రీనివాస్ **

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి అమ్మవారి బిడ్డలమైన మేము నిస్వార్ధ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కులాలతో, మతాలతో, ప్రాంతాలతో, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యే నమః

# VJI CHARTER GOVERNORS



**District V001J**
An. Alamuri Amarnadh



**Guntur District**
An. Ranga Ratnasri



**Anakapalli District**
An.Sreenadhu Venkata Madhava



**West Godavari District**
An. Srikakulapu Kali Krishna



**Visakhapatnam District**
An. Badam N.V.Kamala Sri



**East Godavari District**
An.Nagumalli Rajarao



**Kurnool District**
An. B. Shyam Sundar Gupta



**Prakasam District**
An. Sadu V. Praveen Kumar



**Chitoor District**
An. Grandhe Kanakaraj Manohar

## Calendar Of Events 2025-2026

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | April 1st 2025 | - | Tuesday | - | Summer Water Camps |
| 2. | April 23rd 2025 | - | Wednesday | - | INP Marriage Day |
| 3. | May 7th 2025 | - | Wednesday | - | Ammavari Jayanthi |
| 4. | June 21st 2025 | - | Saturday | - | Yoga Day |
| 5. | July 14th 2025 | - | Monday | - | Business Day |
| 6. | August 3rd 2025 | - | 1st Sunday | - | Friendship Day |
| 7. | August 15th 2025 | - | Friday | - | Independence Day |
| 8. | September 5th 2025 | - | Friday | - | Teachers Day |
| 9. | October 2nd 2025 | - | Thursday | - | Gandhiji Jayanthi |
| 10. | November 22nd 2025 | - | Saturday | - | Founders Birthday |
| 11. | December 15th 2025 | - | Wednesday | - | Potti Sriramulu Vardhanti |
| 12. | December 21st 2025 | - | 3rd Sunday | - | Sports Meet |
| 13. | January 4th 2026 | - | Sunday | - | Rangoli Competition |
| 14. | January 20th 2026 | - | Tuesday | - | Atmarpana Dinotsavam |
| 15. | January 26th 2025 | - | Monday | - | Republic Day |
| 16. | January 30th 2026 | - | Friday | - | Gandhiji Vardhanthi |
| 17. | February 15th 2026 | - | Sunday | - | Maha Sivaratri |
| 18. | March 8th 2026 | - | Sunday | - | Women's Day |
| 19. | March 16th 2026 | - | Monday | - | Potti Sriramulu Jayanthi |
| 20. | March 19th 2026 | - | Thursday | - | Ugadi-VJI Formation Day |

# VJI COACHES



An. Potta Swapna



An. Thanguturu Sruthi



An. Narayanam Thulasi Swapna



An. Ranga Ratnasri



An. Nadella Sreenivasulu



An. Grandhi G.Praveen



An. Annavarapu Sanchitha

# VJI TRAINERS


An. N. R.C.S Nageswara Rao


An. Vutukuri Kiran Kumar


An.Nulu Mohankumar


An.S. Venkata Praveenkumar


An. Gudiguntla Revathi


An. Ranga Chandrasekhar


An.Kaleplli Gouri Shankar


An. Kolla Santhi


An. Dr.Pindukuru Vasavi Devi


An.Gunda Naga Supraja


An. Donthu Naresh

## విశాఖపట్నం జిల్లాలో వాసవి జాగృతి నూతన క్లబ్ నటరాజ్ విశాఖపట్నం ప్రమాణ స్వీకార వేడుకలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ నాయకత్వంలో మే 04 -05-2025న వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం నూతన క్లబ్ ను An. గరుడ కృష్ణ అధ్యక్షతన వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం నూతన క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం విశాఖపట్నం వాల్టర్ క్లబ్ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు.







ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఆర్యన్ కొల్లూరు కామరాజు, ఛైర్మన్ ఫర్ వాసవి వ్యాపార వికాస్ ఆర్యన్ అడ్డగళ్ళ సునీత, ఆర్యన్ అడ్డగళ్ళ వేవే గుప్తా, చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## CLUB SUPPLIES













































Fridge Magnet
&Paper weight

### వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

# అమ్మవారి జయంతి సందర్భంగా పలు జిల్లాలో వేడుకలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పలు జిల్లాలో వివిధ క్లబ్ ల సేవా కార్యక్రమాలు.

వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారు అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారి శోభయాత్ర మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.







వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ట్రేజరర్ An. 4*VJF Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా హిందూపురం లోని సువర్ణ వాసవి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.




# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు జిల్లా గవర్నర్ ఆర్యన్ రంగా రత్నశ్రీ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలునిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.




వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ ఆర్యన్ గరుడ కృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పసుపుతో అమ్మవారి పాదాలు చేసి గుడిలో సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





వాసవి జాగృతి క్లబ్ నవనంది ప్రెసిడెంట్ ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పంచామృతాభిషేకము,కుంకుమ పూజలు మరియు ప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ హనుమాన్ జంక్షన్ వారు అమ్మవారి జయంతి సందర్భంగా ఊరేగింపు మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.





వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, ప్రెసిడెంట్ ఆర్యన్ వేముల శోభా దేవి మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా అభిషేకము మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.





వాసవి జాగృతి చోడవరం వారు అనకాపల్లి జిల్లా గవర్నర్ ఆర్యన్ శ్రీనాధు వెంకట మాధవ గారు అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి  పూజా కార్యక్రమాలు ఊరేగింపు నిర్వహించారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ లక్ష్మీ దుర్గా మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారి శోభాయాత్ర మరియు కలశాల పూజలో పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి పసుపు కుంకుమ అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజాయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్నకుమారి మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి, మెరిట్ విద్యార్థినికి స్కాలర్షిప్ అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరు నాగలక్ష్మి మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొని గుప్పెడు బియ్యం కార్యక్రమం నిర్వహించారు.



వాసవి జాగృతి క్లబ్ మితరమండలి గిద్దలూరు ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి  వారు అమ్మవారి జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.



వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ ప్రెసిడెంట్ ఆర్యన్ పులికొండ హనుమంత రావు మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మవారి జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు.



## STATUES


















విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007
Mobile:9281144599,9281044599

# వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల పుట్టినరోజులు సందర్భంగా వేడుకలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారి ఆధ్వర్యంలో ఆర్యన్ గుండా అక్షయ పుట్టినరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు. గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యుల నుంచి సేకరించిన బియ్యం మహిళలకు అందజేశారు.





## మజ్జిగ పంపిణీ

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారి ఆధ్వర్యంలో ఆర్యన్ గుండా అమృత పుట్టినరోజు సందర్భంగా 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ గుండా నాగ సుప్రజ, క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ వేముల లక్ష్మీ శోభా దేవి పాల్గొన్నారు.








## వైద్యం నిమిత్తం చిన్నారికి ఆర్థిక సహాయం

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారు చిన్నారి కాన్సర్ ట్రీట్మెంట్ కి ఆర్థిక సహాయం మేరకు క్లబ్ సభ్యులు కలిసి 3000 రూపాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ వేముల లక్ష్మీ శోభా దేవి, కార్యదర్శి,కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







## గోధుమలతో అమ్మవారికి వాయనం సమర్పణ

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారు జ్యేష్ఠ మాసం సందర్భంగా బనగానపల్లె కొండపేట లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి గోధుమలతో వాయనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, VJI ట్రైనర్ ఆర్యన్ పిందుకూరు వాసవి దేవి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# Registrations & Permissions







ISO
International
Organization for
Standardization







NITI Aayog
DARPAN
MH/2019/0245354




**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds.**

**Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

## వాసవి జాగృతి క్లబ్ చోడవరం

## భామలు – సత్యభామలు

వాసవి జాగృతి క్లబ్ చోడవరం వారు "భామలు – సత్యభామలు" కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ కేశవరపు విజయ్ రాజ్, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు కలిసి నిర్వహించారు. సేవా కార్యక్రమం లోనే కాకుండా వినోదాత్మకమైన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.





ఈ కార్యక్రమంలో అనకాపల్లి చార్టర్ గవర్నర్ ఆర్యన్ శ్రీనాధు వెంకట మాధవ, కేబినెట్ కోశాధికారి ఆర్యన్ తమ్మన సుబ్రమణ్యం గుప్తా, VJI కోచ్ ఆర్యన్ పొట్టా స్వప్న పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంప్

వాసవి జాగృతి క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో కశింకోట మండలం లో శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. వీరిలో 50 మంది ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు, మరియు ఒక వికలాంగురాలికి వీల్ చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ శ్రీనాధు వెంకట మాధవ, కేబినెట్ కోశాధికారి ఆర్యన్ తమ్మన సుబ్రమణ్యం గుప్తా, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ విజ్జపు మల్లేశ్వరరావు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో



విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్


















## చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V004J చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ గారి పుట్టినరోజు సందర్భంగా వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం వారు 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.







ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ గరుడ కృష్ణ, ఆర్యన్ విజయ కృష్ణ, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.











# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో పలు జిల్లాలో గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ నవనంది ప్రతి అమావాస్య నాడు క్లబ్ సభ్యులతో కలిసి గుప్పెడు బియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు. క్లబ్ సభ్యుల ద్వారా సేకరించిన బియ్యం అన్నదానం నిమిత్తం దేవాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా, కాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మలిపెద్ది నాగరాజు, డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ బొగ్గరపు పుష్పలత, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## వాసవి జాగృతి క్లబ్ పొట్టి శ్రీరాములు

వాసవి జాగృతి క్లబ్ పొట్టి శ్రీరాములు వారు క్లబ్ సభ్యుల నుంచి సేకరించిన 25 కేజీల బియ్యం అన్నదానం నిమిత్తం దేవాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ తాళ్ళూరి జనార్ధన్, కార్యదర్శి, కోశాధికారి, ఆర్యన్ ఎల్లూరు రామకృష్ణయ్య మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మీ విజయవాడ వారు క్లబ్ సభ్యులతో కలిసి గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యుల నుంచి బియ్యం సేకరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్అధ్యక్షురాలు ఆర్యన్ టంగుటూరు నాగలక్ష్మీ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మీ విజయవాడ వారు క్లబ్ సభ్యుల నుంచి బియ్యం సేకరించిన పారిశుధ్య కార్మికులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు క్లబ్ సభ్యులతో కలిసి గుప్పెడు బియ్యం కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యుల నుంచి 25కేజీల బియ్యం బస్తాలను సేకరించి ఆలయ వ్యవస్థాపకులు స్వామీజీ శ్రీ వాసుదేవానంద గారికి అన్నదాన నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## 10th క్లాస్ స్టూడెంట్స్ కి మొమెంటోస్ అందజేత మరియు సేవా కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ నవనంది వారు 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు పైబడి ఉత్తమ ఫలితాలు సాధించిన 13 మంది స్టూడెంట్స్ కి జిల్లా గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా గారి ఆర్థిక సహకారంతో మొమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మలిపెద్ది నాగరాజు, క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి క్లబ్ నవనంది వారు నూతన వివాహమైన చిన్ని అనే అమ్మాయికి బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా,కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మలిపెద్ది నాగరాజు,క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ పాల్గొన్నారు.




## పెళ్ళిరోజు సందర్భంగా వేడుకలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి క్లబ్ నవనంది అధ్యక్షులు ఆర్యన్ కురాకు శ్రీనివాస దత్తాత్రేయ పెళ్ళిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొట్టిశ్రీరాములు క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ తాళ్ళూరి జనార్ధన్, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కర్నూలు జిల్లా కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మలిపెద్ది నాగరాజు, లక్ష్మి దేవి పెళ్ళిరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్తా, డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ బొగ్గరపు పుష్పలత మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## బీరువా అందజేత

వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు ICC ఆఫీసర్ ఆర్యన్ సూరే చెంచయ్య గారి ఆర్థిక సహాయంతో గిద్దలూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆర్యన్ వాడకట్టు రంగా సత్యనారాయణ చేతుల మీదగా ఆర్యన్ G రంగస్వామి గారికి బీరువా అందజేశారు.








ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యవైశ్య సంఘం ఆధ్యక్షులు ఆర్యన్ వాడకట్టు రంగా సత్యనారాయణ, ICC ఆఫీసర్ ఆర్యన్ సూరే చెంచయ్య, ఆర్యన్ బాదం వెంకటేశ్వర్లు,క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పసుపు, కుంకుమ సారె సమర్పణ

వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు క్లబ్ సభ్యులు కలిసి పెనుగొండ వాసవి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జోన్ చైర్మన్ ఆర్యన్ తేలాప్రోలు వెంకట లక్ష్మి, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







# పలు జిల్లాలో హనుమాన్ జయంతి వేడుకలు

## బనగానపల్లి

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా పలు జిల్లాలో వివిధ క్లబ్ సేవా కార్యక్రమాలు చేశారు.

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారు హనుమాన్ జయంతి సందర్భంగా పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ వేముల శోభా దేవి, కార్యదర్శి, కోశాధికారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కర్నూలు జిల్లా కాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మలిపెద్ది నాగరాజు హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు.




# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గ హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్నకుమారి హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన సేవాలో పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరి నాగలక్ష్మి హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.





# $V^3$ గర్తపురి బిజినెస్ గ్రూప్ 8వ సమావేశం

ఆర్య వైశ్య వ్యాపార అభివృద్ధి కొరకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు $V^3$ (వాసవి వ్యాపార వికాస్) అనే పథకం ద్వారా ముందుకు రావడం జరిగినది . ఈ కార్యక్రమంలో భాగంగా $V^3$ గర్తపురి బిజినెస్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవటం జరిగినది.

మొదటి నాలుగు నెలలు కాలంలో 40 మంది సభ్యులను వివిధ వ్యాపార రంగాలలో ఉన్న వారందరినీ ఒక టీం గా చేసి మన ఆర్యన్స్ అందరికీ వారి యొక్క వ్యాపారాన్ని తెలియచేస్తూ, ప్రత్యేకమైన డిస్కౌంట్ ఇస్తూ వారి వ్యాపారాలని అభివృద్ధి చేసకుంటున్నారు.

వ్యాపారస్తునికి సభ్యుని కి లాభం చేకురాలనేది $V^3$ యొక్క ముఖ్య ఆశయం.

ప్రతి నెల 2 వ శనివారం మరియు 4 వ శనివారం ఈ సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు 3,32,00,560 రూపాయల వ్యాపార లావా దేవీలు జరిగాయి.










## 1st International Core Council Meeting

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని 1st ఇంటర్నేషనల్ కోర్ కౌన్సిల్ మీటింగ్ మే 25వ తారీకు విశాఖపట్నం లోని అంబిక సీ గ్రీన్ హోటల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్,ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ An. గోల్డెన్*VJF నాగసూరి మురళీమోహన్ రావు, ఇంటర్నేషనల్ ట్రేజరర్ An. 4*VJF Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా, ICC ఆఫీసర్స్, చార్టర్ గవర్నర్స్, మరియు విశాఖపట్నం జిల్లా డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.










ICC మీటింగ్ లో  భాగంగా అనకాపల్లి జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ శ్రీనాధు వెంకట మాధవ మరియు ICC ఆఫీసర్ Dr. సి. ఎస్. కుమార్ గారికి డిస్ట్రిక్ట్ V003J బ్యానర్ , విశాఖపట్నం జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ మరియు ICC ఆఫీసర్స్ మరియు డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ V004J బానర్స్ ను అందజేశారు.




డిస్ట్రిక్ట్ V004J చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ మరియు ICC ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఆరు నూతన క్లబ్ లు విశాఖ వారియర్స్, విశాఖ గ్రీన్ సిటీ, విశాఖ పరివార్, విశాఖ కోహినూర్, గాజువాక సమైక్యత, విశాఖ నవరత్నాస్ క్లబ్ బ్యానర్ లు అందుకున్నారు.









# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ICC మీటింగ్ లో క్లబ్ లు చేసే సేవా కార్యక్రమాలు గుప్పెడు బియ్యం, వేస్ట్ టు బెస్ట్ మరియు మెమ్బర్షిప్ గ్రోత్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్*VJF నాగసూరి మురళీమోహన్ రావు, 4*VJF Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా గారిని సన్మానం చేశారు.





















ICC మీటింగ్ లో ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఆర్యన్ కొల్లూరు కామరాజు క్రౌన్*VJF -40000 Rs ప్రకటించారు.

ఆర్యన్ దుర్గా శాంతి 1st డైమండ్*VJF-30000 ప్రకటించారు.






## జాగృతి జవాన్

సమాజంలో అందరికీ సేవలందిస్తున్న మన ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు ఏదైనా ఇబ్బంది కలిగినచో ఆ కష్ట కాలంలో మీకు సపోర్టుగా ఉండటానికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని వాసవి జాగృతి జవాన్లు సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. మన ఆర్యవైశ్య వ్యాపారస్తులకు గాని, మన ఆర్యవైశ్య ఆడపిల్లలకు కానీ ఎవరైనా దౌర్జన్యం చేసి ఏదైనా ఇబ్బంది కలిగినచో మీ దగ్గరలో ఉన్న జాగృతి జవాన్లను సంప్రదించగలరు.

## డిస్ట్రిక్ V001J ఫస్ట్ లేడి ఆర్యన్ ఆలమూరి వాణి గారి పుట్టినరోజు వేడుకలు

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు డిస్ట్రిక్ట్ V001J ఫస్ట్ లేడి ఆర్యన్ ఆలమూరి వాణి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా  ఫౌండర్స్ క్లబ్ తరుపున కేక్ కటింగ్ మరియు అపార్ట్మెంట్స్ లోని పనిచేసే సెక్యూరిటీ గార్డ్ కి, మహిళలకు కిరాణా సరుకులు అందజేశారు.







ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, డిప్యూటీ గవర్నర్  ఆర్యన్ వనమా విశ్వేశ్వర రావు, కేబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కేబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్, క్లబ్ అధ్యక్షురాలు ఆర్యన్ వనమా కనకరత్నం మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు ఇచ్చినటువంటి పిలుపు మేరకు వేసవి కాలంలో పబ్లిసిటీ సేవా కార్యక్రమాలు కాకుండా  అవసరమైన చోట అవసరమైనటువంటి సేవా కార్యక్రమాలుచెయ్యాలనే సదుద్దేశ్యంతో ఇచ్చిన పిలుపు మేరకు వేసవి కాలంలో బాటసారులకు, భక్తులకు మజ్జిగ మరియు మంచినీటి చలివేంద్రం కార్యక్రమాలు నిర్వహించినటువంటి ప్రతి క్లబ్ ప్రెసిడెంట్స్, సెక్రేటరీస్, ట్రేజరర్స్ మరియు బోర్డు మెంబర్స్. ప్రత్యేకించి ఈ ప్రోగ్రాం ఇంత దిగ్విజయంగా జరగడానికి కారణమైనటువంటి దాతలు మరియు జిల్లా అధికారులకు, ఇంటర్నేషనల్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

మరి రాబోయే కాలంలో కూడా ఇటువంటి అవసరమైన సేవా కార్యక్రమాలు చేసే విషయంలో వాసవి జాగృతి క్లబ్స్ ముందంజులో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఇంత చక్కటి ప్రోగ్రాం ఏర్పాటు చేసినందుకు గ్రామాలు,నగరాలు నుంచి ప్రజలు చాలా మంచి అభిప్రాయం  తెలియజేశారు.

మరి రాబోయే రోజుల్లో కూడా శ్రీ వాసవి అమ్మవారి యొక్క ఆశీస్సులతో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి, సభ్యులకు మంచి చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము.

మీ

An. వాసవి జాగృతి *VJF

Dr. తిరివీధి వేణుగోపాల్

ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు

# వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా ప్రకాశం జిల్లా వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు మే 1వ తారీకు నుంచి మే 31వ తారీకు వరకు 31 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్, కాబినెట్ కార్యదర్శి, కాబినెట్ కోశాధికారి, మరియు సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ ఆర్యన్ శివపురం హరికృష్ణ, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్















# వాసవి జాగృతి ఇంటర్నేషనల్














# వాసవి జాగృతి ఇంటర్నేషనల్














# వాసవి జాగృతి క్లబ్ గర్తపురి
# చలివేంద్రం సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా గుంటూరు డిస్ట్రిక్ట్ వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు ఏప్రిల్ 1వ తారీకు నుంచి మే 30వ తారీకు వరకు 53 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ రంగా రత్నశ్రీ, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అన్నవరపు సంచిత, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ లక్ష్మీ నరసింహ మూర్తి, సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య అతిధులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ అద్దేపల్లి శివ సూర్య రాఘవేంద్ర రావు, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.
వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.


















ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
36వ రోజు మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీ పరుచూరు హరీష్ ధ॥ప॥ వైష్ణవి గార్లు
కుమారుడు తియాష్
ది. 11-05-2025 ఆదివారము
మధ్యాహ్నం 12-00 గంటలకు




ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీ శివదుర్గా
మెడికల్స్
భగత్‌సింగ్ బొమ్మ సెంటర్
కొత్తపేట, గుంటూరు


చల్లని మజ్జిగ పంపిణీ


చల్లని మజ్జిగ పంపిణీ


ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
42వ రోజు మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీ మాజేటి పవన్ కుమార్ గారి
పుట్టినరోజు సందర్భముగా
తల్లిదండ్రులు శ్రీ మాజేటి వెంకటేశ్వరరావు
ధ॥ప॥ సౌభాగ్యలక్ష్మి గార్లు
ది. 17-05-2025 శనివారము
మధ్యాహ్నం 12-00 గంటలకు




ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
50వ రోజు మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీ గుడివాడ జయంత్ గారి
పుట్టినరోజు సందర్భముగా
ది. 25-05-2025 ఆదివారము
మధ్యాహ్నం 12-00 గంటలకు


చల్లని మజ్జిగ పంపిణీ


ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
ధ॥ప॥ మోహన కుమారి
జ్ఞాపకార్థం
కుమారులు
కూర్నాల జితేంద్ర, రోహిత్, రవీంద్ర
ది. 26-05-2025 సోమవారము
మధ్యాహ్నం 12-00 గంటలకు


చల్లని మజ్జిగ పంపిణీ


చల్లని మజ్జిగ పంపిణీ



ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
52వ రోజు మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీమతి అమరా విజయలక్ష్మి గారి
పుట్టినరోజు సందర్భముగా
భర్త శ్రీ అమరా బాలవిశ్వేశ్వరరావు
కుమారుడు సాయి కమలేష్
ది. 27-05-2025 మంగళవారము
మధ్యాహ్నం 12-00 గంటలకు








ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
53వ రోజు మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీ గొడవర్తి శివ ప్రసాద్
ధ॥ప॥ విజయలక్ష్మి
కుమారుడు సాయి తేజ
కుమార్తె మోహాన లక్ష్మి గార్లు
ది. 28-05-2025 బుధవారము
మధ్యాహ్నం 12-00 గంటలకు
రాఘవేంద్ర టెక్స్‌టైల్స్
కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎదురు, కొత్తపేట, గుంటూరు














ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
మజ్జిగ పంపిణి
కార్యక్రమమునకు సహకరించినవారు
VASUNDHARA'S
Charitable Trust
వసుంధర ఛారిటబుల్ ట్రస్ట్
డోర్ నం. 16-3-5,6, పూసల సుబ్బయ్య వీధి, పాతగుంటూరు, గుంటూరు - 1
ఫౌండర్ & ఛైర్మన్
సెల్ : 98492 43128






# వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారి చలివేంద్రం మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ ఏప్రిల్ 1వ తారీకు నుంచి మే 28వ తారీకు వరకు 28 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య  అతిధులకు  క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ పులికొండ హనుమంత రావు , కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.












వాసవి జాగృతి క్లబ్
గ్రేటర్ అజిత్ సింగ్ నగర్
క్లబ్ నెం - 36 Dist-V001J రీజియన్ - 1 జోన్ -1 2025 & 2026
మజ్జిగ పంపిణీ
05 - 05- 2025
ఆర్యన్
నలమోలు ఆంజనేయులు గారు
అరుణ కుమారి
ఉదయం 10 -30 లకు పైపుల రోడ్ లోని స్మైల్ డ్రెసస్ వద్ద
మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుపుతున్నారు కావున
సభ్యులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం
చేయవలసిందిగా కోరుచున్నాము








వాసవి జాగృతి క్లబ్
గ్రేటర్ అజిత్ సింగ్ నగర్
క్లబ్ నెం - 36 Dist-V001J రీజియన్ - 1 జోన్ -1 2025 & 2026
మజ్జిగ పంపిణీ
ఆర్యన్ 08 - 05- 2025
స్వామి రవికుమార్ గారు
నాగమణి
ఉదయం 11 -30 లకు హనుమాన్ పేటలో ని ఆలపాటి
రామారావు కళ్యాణం మండపం లో మజ్జిగ పంపిణీ
కార్యక్రమం జరుపుతున్నారు కావున సభ్యులందరూ
విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా
కోరుచున్నాము






వాసవి జాగృతి క్లబ్
గ్రేటర్ అజిత్ సింగ్ నగర్
క్లబ్ నెం - 36 Dist-V001J రీజియన్ - 1 జోన్ -1 2025 & 2026
మజ్జిగ పంపిణీ
HAPPY Wedding ANNIVERSARY
ఆర్యన్ 09 - 05- 2025
పులికొండ పూర్ణచంద్రరావు గారు
భారతి
గార్ల పెళ్లి రోజు సందర్భంగా
ఉదయం 10 -30 లకు పైపుల్ రోడ్డులోని స్మైల్ డ్రెస్సెస్ వద్ద
మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుపుతున్నారు కావున
సభ్యులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం
చేయవలసిందిగా కోరుచున్నాము








వాసవి జాగృతి క్లబ్
గ్రేటర్ అజిత్ సింగ్ నగర్
క్లబ్ నెం - 36 Dist-V001J రీజియన్ - 1 జోన్ -1 2025 & 2026
మజ్జిగ పంపిణీ
11 - 05- 2025
ముఖ్యఅతిధి
ఆర్యన్
గౌ" మన గవర్నర్ గారైన
ఆలమూరి అమరనాధ్ గారు
ఉదయం 10 -30 లకు పైపుల్ రోడ్డులోని స్మైల్ డ్రెస్సెస్ వద్ద
మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుపుతున్నారు కావున
సభ్యులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం
చేయవలసిందిగా కోరుచున్నాము
ధాతలు
ఆర్యన్ కొల్లి మల్లికార్జున కుమార్ భారతి
ఆర్యన్ చిన్ని నాగేంద్ర కుమార్ శ్రావణి








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్




























# వాసవి జాగృతి ఇంటర్నేషనల్



























# వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి చలివేంద్రం సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ మార్చి 30వ తారీకు నుంచి ఇప్పటివరకు చలివేంద్రంతో పాటు క్లబ్ ప్రమాణస్వీకారం చేసిన మొదలు అధ్యక్షురాలు ఆర్యన్ తొండెపు రాధ వారి టీమ్ వారు నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. అందులో కొన్ని సేవా కార్యక్రమాలు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ V. ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య అతిధులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున ధన్యవాదాలు.
























# వాసవి జాగృతి ఇంటర్నేషనల్














# వాసవి జాగృతి ఇంటర్నేషనల్














## వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మీ విజయవాడ వారి చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ ఏప్రిల్ 1వ తారీకు నుంచి మే 19వ తారీకు వరకు 41 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య అతిధులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరి నాగ లక్ష్మి, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.
వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.















SRI LAKSHMI VIJAYAWADA









శ్రీ లక్ష్మి విజయవాడ


VASAVI JAGRUTI CLUB
SRI LAKSHMI VIJAYAWADA










Club Code : 0050
వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ


వాసవి జాగృతి ఇంటర్నేషనల్
Club Code : 0050




VASAVI JAGRUTI CLUB


VASAVI JAGRUTI CLUB
SRI LAKSHMI VIJAYAWADA

# వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ వారి చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ మార్చి 31వ తారీకు నుంచి మే 30వ తారీకు వరకు 41 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య అతిధులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్న కుమారి, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.









# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

















VASAVI JAGRUTI CLUB
DHANALAKSHMI VIJAYAWADA


VASAVI JAGRUTI CLUB
SRI DHANALAKSHMI VIJAYAWADA



















# వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారి చలివేంద్రం సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ మార్చి 30వ తారీకు నుంచి మే 18వ తారీకు వరకు 50 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య  అతిధులకు  క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మి దుర్గా, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.
వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.


























VASAVI JAGRUTI CLUB
SRI VARALAKSHMI
VIJAYAWADA

VASAVI JAGRUTI CLUB
SRI VARALAKSHMI

VASAVI JAGRUTI CLUB
SRI VARALAKSHMI
VIJAYAWADA








Sprite
SRINIVASA GENERAL STORES

# వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి విజయవాడ వారి చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ఏప్రిల్ 1వ తారీకు నుంచి మే 15వ తారీకు వరకు 45 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య  అతిధులకు  క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షీ , కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.













# వాసవి జాగృతి ఇంటర్నేషనల్



















VASAVI JAGRUTI CLUB


VASAVI JAGRUTI CLUB






OPPO Reno10 5G
11 May 2025 at 13:01




OPPO Reno10 5G
14 May 2025 at 12:19




VASAVI JAGRUTI CLUB


GUPTA'S

# వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి చలివేంద్రం కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి కాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి చలివేంద్రం లో భాగంగా డిస్ట్రిక్ట్ V001J వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ ఏప్రిల్ 1వ తారీకు నుంచి మే 12వ తారీకు వరకు 42 రోజులు పాటు చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ సహకరించిన దాతలకు విచ్చేసిన ముఖ్య అతిదులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ వనమా కనకరత్నం, కార్యదర్శి, కోశాధికారి మరియు వారి టీం ధన్యవాదములు తెలియజేశారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున వీరందరికి ధన్యవాదాలు.














: Stationery, Fashion, Jewellery, Gift Articles, Toys & Bangles








## మాతృదినోత్సవం సందర్భంగా వేడుకలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ ఆధ్యక్షురాలు ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా వారి పిల్లలు మాతృదినోత్సవం సందర్భంగా పాద పూజ చేశారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ ఆధ్యక్షురాలు ఆర్యన్ టంగుటూరు నాగలక్ష్మి మాతృదినోత్సవం సందర్భంగా గుప్పెడు బియ్యం కార్యక్రమం మరియు వారి అమ్మగారికి చిరు సత్కారం చేశారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ ఆధ్యక్షురాలు ఆర్యన్ తొండెపు రాధ మరియు క్లబ్ సభ్యులు మాతృదినోత్సవం సందర్భంగా బహుమతులు అందుకున్నారు.





# విశ్వాసంతో విజయం

ఒక వ్యక్తి ఎడారిలో దారి తప్పిపోయాడు. అతడు తెచ్చుకున్న నీళ్లు రెండు రోజుల తర్వాత అయిపోయాయి.



నడుస్తున్నాడు..... నీరు ఎక్కడా కనబడటం లేదు. తన జీవితపు ఆఖరు దశకు చేరానని అతడికి తెలిసిపోయింది. ఈ రాత్రి గడవదు. రేపు ఉదయం చూడను అని అనుకుంటున్న దశలో ప్రయత్నం చెయ్యడమా? అలాగే నిరాశతో కూలబడి పోవడమా ఎటూ నిశ్చయించుకోలేక పోతున్నాడు. దూరంగా ఒకగుడిసెలాంటిది కనబడింది. అది నిజమా? తన భ్రమా? ఏమో! నిజమేమో! అక్కడ తనకు నీరు దొరకవచ్చునేమో! చనిపోయేముందు ఆఖరి ప్రయత్నం చెయ్యాలనుకున్నాడు.

శక్తిని కూడదీసుకున్నాడు..... తడబడిపోతున్న అడుగులతో ముందుకు నడుస్తున్నాడు. గుడిసెలోకి వెళ్లాడు. అక్కడ ఒక నీటి పంపు (బోరింగ్) కనబడింది.దానిని చూడగానే ప్రాణం లేచి వచ్చినట్టయింది. దాని దగ్గరకి వెళ్లి కొట్టాడు. నీరు రావడం లేదు. శక్తినంతా ఉపయోగించి కొట్టాడు. అయినా ప్రయోజనం లేదు. నిరాశ నిస్పృహ ఆవరించాయి. ఒంట్లో ఉన్న కొద్ది నీరూ అయిపోయింది. కళ్లు మూసుకుపోతున్నాయి . అప్పుడతనికి గుడిసె మూలన సీసా కనిపించింది. దానిలో నీరు ఉంది. మూత గట్టిగా బిగించి ఉంది. మూత విప్పి దాన్ని ఎత్తిపట్టి తాగుదామని పైకి ఎత్తాడు. దానికి ఒక కాగితం కట్టి ఉంది. దాని మీద ఇలా ఉంది. ఈ బాటిల్‌లో నీరు బోరింగ్ పంపులో పోయండి. పంపు కొట్టండి... నీరు వస్తుంది. మీరు మళ్లీ ఈ బాటిల్ నింపి పెట్టండి. అతడికి సందేహం కలిగింది. ఈ నీరు తాగెయ్యడమా? బోరింగ్ పంపులో పొయ్యడమా? ఎంత కొట్టినా రాని నీరు... ఈ బాటిల్లో నీరు పోస్తే వస్తుందా? ఉన్న ఈ నీరు కాస్తా పోసేస్తే తర్వాత రాకపోతే తన గతి ఏమి కాను? చేతిలో ఉన్న నీరు తాగితే కనీసం ఇంకో రెండు రోజులు బతకొచ్చు. అందులో పోసేస్తే మరణం ఖాయం.ఏమి చేయాలి...? ఎంతకూ ఆలోచనలు తెగడం లేదు. ఒక నిశ్చయానికి వచ్చాడు.



అతను నీళ్లను పంపులో పోశాడు. బోరింగ్ పంపు కొట్టడం మొదలుపెట్టాడు. ఆశ్చర్యం. పాతాళ గంగ పైకి తన్నుకు వచ్చింది. నీళ్లు తాగి బాటిల్ నింపాడు. మూలన పెట్టాడు. తను తెచ్చుకున్న బాటిల్ నింపుకున్నాడు. గుడిసెలో ఎడారి నుండి దారి చూసే మ్యాప్ కనబడింది. తను ఎటు వెళ్లాలో చూసి బయలుదేరాడు. ఏదైనా పొందాలంటే ఇవ్వడం నేర్చుకోవాలి. ఇవ్వడం వల్ల మనం పొందగలం అనే నమ్మకాన్ని కలిగి ఉండాలి. ఫలితం మీద ఆశ పెట్టుకోకుండా ప్రయత్నించాలి.

కృషి చెయ్యకుండా ఫలితం ఆశించకూడదు.

*నువ్వు ఇవ్వకుండా దేనినీ పొందలేవు*

## థాయిలాండ్ లో వాసవి జాగృతి వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ప్రోత్సహంతో డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమురి అమర్నాధ్ గారి సహకారంతో వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు క్లబ్ ప్రారంభించిన రోజు నుంచి నిరంతరంగా నేటి వరకు 150 రోజులు సేవా కార్యక్రమాలు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ, కార్యదర్శి ఆర్యన్ ఊటుకూరి మాలతి, కోశాధికారి ఆర్యన్ మద్ది వెంకట లక్ష్మి మరియు క్లబ్ సభ్యుల సహకారంతో చేశారు.

క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ గారు కుటుంబ సభ్యులతో కలిసి థాయిలాండ్ ట్రిప్ కు వెళ్లారు. నిరంతర సేవా కార్యక్రమంలో భాగంగా థాయిలాండ్ లో కూడా వారి యొక్క సేవా కార్యక్రమాలు చేశారు. వారి సేవలో భాగంగా కొన్ని కార్యక్రమాలు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్





స్వదేశంలోనే కాదు విదేశంలో కూడా మన వాసవి జాగృతి సేవా కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ గారికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరుపున ధన్యవాదాలు.









# వేస్ట్ టు బెస్ట్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి*VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారు వైజాగ్ లో ICC మీటింగ్ లో వేస్ట్ టు బెస్ట్ అను కార్యక్రమాన్ని జూన్ 1వ తారీకు నుంచి అధికారికంగా ప్రారంభించారు. ఆ కార్యక్రమానికి కొనసాగింపుగా.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ తొండెపు రాధ గారు సేవా కార్యక్రమంలో భాగంగా వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమం కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ కి, కార్మికులకు, వర్కర్స్ కి బట్టలు పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ గారు వేస్ట్ టు బెస్ట్ కార్యక్రమంలో భాగంగా షాప్ లోని వర్కర్ కి సైకిల్ మరియు ఒక మహిళకు చీర అందజేశారు.




## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమః

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాధ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యెక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు

మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గనట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక



చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందదానికి దశరథ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక

ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ





భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.

కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధుల యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని



పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన



భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము

తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో పాటు అగ్రిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని



గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.



వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మీ